జిల్లాలో 'పేట'లోనే అత్యధిక ఓటర్లు



పోలింగ్ బూత్‌ల వారీగా నియోజకవర్గ మ్యాప్

- తుది జాబితా ప్రకారం 2.47లక్షల మంది ఓటర్లు
- 292 పోలింగ్ స్టేషన్లతో పెద్ద నియోజకవర్గంగా గుర్తింపు
- రెండో స్థానంలో చోడవరం



తుది జాబితా ఓటర్ల వివరాలు వెల్లడిస్తున్న ఈఆర్‌వో రామలక్ష్మి

మండలాల వారీగా పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే..

మండలం	పోలింగ్ బూత్‌లు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
కోటవురట్ల	1-52	21422	22391	00	43813
పాయకరావుపేట	53-142	39060	39367	00	78427
నక్కపల్లి	143-217	32095	32486	00	64581
ఎస్‌రాయవరం	218-292	29334	31351	02	60687
మొత్తం	292	121911	125595	02	247508

నక్కపల్లి: తాజాగా ప్రకటించిన ఓటర్ల ముసాయిదా తుది జాబితా ప్రకారం జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గమే పెద్ద నియోజకవర్గంగా గుర్తించబడింది. మిగిలిన నియోజకవర్గాల కంటే పాయకరావుపేట నియోజకవర్గంలోనే ఎక్కువమంది ఓటర్లు, పోలింగ్ స్టేషన్లు కలిగి ఉండటం విశేషం. ఈనెల 22న ప్రకటించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం పాయకరావుపేట నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,47,508 మంది. వీరిలో పురుషులు1,21,911 మంది కాగా మహిళా ఓటర్లు1,25,595 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు ఇద్దరు ఉన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలు 292 ఉన్నాయి.గత ఏడాది అక్టోబరులో ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం చూస్తే ఈ మూడు నెలల్లో ఓటర్లనమోదు ప్రక్రియలో మార్పులు, చేర్పులు ప్రకారం కేవలం396 మంది ఓటర్లు మాత్రమేపెరిగారు.అక్టోబరులో ప్రకటించిన ఓటర్ల జాబితాలో 2,47,112మంది ఓటర్లు నమోదయ్యారు.

నియోజకవర్గంలో పాయకరావుపేట మండలంలో ఎక్కువ ఓటర్ల కలిగిన మండలం పాయకరావుపేట ఇక్కడ 78వేల పైచిలుకు ఓటర్లు కలిగి ఉంది. రెండో స్దానంలో నక్కపల్లి మండలం ఇక్కడ 64వేల ఓటర్లు కలిగి ఉన్నారు. కోటవురట్ల మండంలోతక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్నారు.జిల్లాలో తుది జాబితాప్రకారం పరిశీలిస్తే పాయకరావుపేట తర్వాత చోడవరం నియోజకవర్గంలో 2,15లక్షల మంది ఓటర్లు కలిగి ఉన్నారు. సోమవారంజరిగిన వివిద రాజకీయ పార్టీలసమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్‌డిప్యూటీకలెక్టర్ రామలక్ష్మి తుది జాబితాను విడుదల చేశారు.

మండలంలో 78,427 మంది ఓటర్లు

పాయకరావుపేట : ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన జాబితా ప్రకారం మండలంలో 78,427 మంది ఓటర్లు ఉన్నట్లు మండల తహసీల్దార్ కె.జయప్రకాష్ తెలిపారు. మండలంలో గల 24 గ్రామాలకు గాను 90 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఓటర్లలో 39,060 మంది పురుషులు, 39367 మంది మహిళలు వున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

క్లుప్తంగా

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శ్రీరామమూర్తి

మునగపాక : మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సేవలందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొద్దపు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఒంపోలు సచివాలయంలో వైఎస్సార్ ఆసరా నిధుల జమపై డ్వాక్రా సంఘాలతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి ద్వారం జానకీరామ్ సమావేశంలో పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సీఎం పెద్దపీట



తోటాడ హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

మునగపాక : విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు అన్నా రు. తోటాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత దొడ్డి బాలాజీ, కమిటీ సభ్యులు బొడ్డేడ శ్రీనివాసరావు, జగన్నాథరావు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక: ఎటువంటి లాభా పేక్ష లేకుండా పేదలకు సేవలందిస్తున్న విఘ్నపతి సేవా సంస్థ కృషి అభినందనీయమని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. విఘ్న గణపతి సేవా సంస్థ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు అలంక ప్రకాశరావు, అనకాపల్లి సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, పాలసంఘ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు, మాజీ ఎంపీటీసీ సుధారాణి, వైఎస్సార్‌సీపీ నేతలు సూరిశెట్టి కన్నారావు, దాడి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

క్రీడాకారులకు కిట్ల పంపిణీ



క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక : క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులకు పలు క్రీడలకు సంబంధించిన కిట్లను ఆమె మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రాలో భాగంగా మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈవోఆర్డీ వెంకటలక్ష్మి, మండల పరిషత్ ఏవో ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేడ లిల్లి, బొడ్డేడ బుజ్జి, కొయ్య శేషు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెట్టింగ్‌ల జోలికి పోవద్దు

రాంబిల్లి : బెట్టింగ్‌లు జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ దీనబంధు హెచ్చరించారు. మంగళవారం ఆయన పంచదార్ల, ధారభోగాపురం గ్రామాలకు చెందిన కొందరు యువకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. మండలానికి చెందిన ఇద్దరు ఇటీవల బెట్టింగ్ వ్యవహారంలో పోలీసులకు పట్టుబడ్డారు. త్వరలో ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344

భీమిలి సభకు భారీగా తరలివెళ్లాలి



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ కంబాల జోగులు, బొడ్డేడ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భీమిలిలో నిర్వహించే బహిరంగ సభకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వెళ్లాలని పాయకరావుపేట ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, కంబాల జోగులు పిలుపునిచ్చారు. అడ్డురోడ్డులో మంగళవారం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ హాజరై చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ కేడర్ బలంగా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా చూడాలని, అప్పుడే వెనుకబడిన నియోజకవర్గ ప్రజలు మరింత అభివృద్ధి సాధిస్తారని ఆశతో ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభలో ప్రస్తావించే అంశాలను ప్రజలకు నాయకులు వివరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు సీతబాబు, ఎస్.రాయవరం, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు, చిక్కాల రామారావు, మండల యువజన అధ్యక్షుడు నల్లపురాజు వెంకటరాజు, ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, నాయకులు, శ్రీపతిరాజు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, వెదుళ్ల బంగారి, పుట్టా సుధాకర్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన



వ్యాస రచన పోటీలు పరిశీలిస్తున్న ఎంఈవో నరేష్

నక్కపల్లి : ఈనెల 25న జాతీయర ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించినట్టు ఎంఈవో కుంచం నరేష్ తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు హాజరయ్యారన్నారు. పోటీలకు నిర్వాహకులుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్ ఆచార్యులు వ్యవహరించారన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యాన్ని ప్రతి పౌరుడు గుర్తించాలన్నారు. దృఢ ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పడానికి ఎటువంటి నాయకులను ఎన్నుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు విశేష స్పందన లభించిందన్నారు. తెలుగు పండిట్ ఆచార్యులు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద దేశాల్లో భారత్ ఒకటని, ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని శాసించే శక్తిమంతుడు ఓటరు అన్నారు. అంతటి విలువైనది కావడంతో ప్రతి పౌరుడు ఓటుహక్కు తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ పోటీల్లో పెద బోదిగల్లం ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ సిరాజీనిషా ప్రథమ స్థానంలోను , నక్కపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి నరసింహాచార్యులు ద్వితీయ స్థానంలోను నిలిచారన్నారు. వక్తృత్వ పోటీల్లో స్థానిక హైస్కూలు విద్యార్థి షర్మిల ప్రథమ స్థానం, నరసింహాచార్యులు ద్వితీయ స్థానంలోను నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాణి లలిత, ఎన్నికల డీటీ తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప, ఉపాధ్యాయులు సత్యవతి, టి.వి.రమణ పాల్గొన్నారు.

నల్లమారమ్మ జాతరకు పోటెత్తిన జనం



నల్లమారమ్మను దర్శించుకుంటున్న భక్తులు

యలమంచిలి : జిల్లాలో ప్రసిద్ధి చెందిన నల్లమారమ్మ జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. బాణాసంచా వెలుగులు, నృత్య ప్రదర్శనలు, మహిళల కోలాటాలు, తప్పెట గుళ్ల, సాము గరిడీలు, చెట్టు భజనలు, నేల వేషాలు, బంధుమిత్రుల సందడి.. వెరసి అమ్మవారి జాతర సందర్భంగా షేకిళ్లపాలెం జన సంద్రంగా మారింది. నల్లమారమ్మ తల్లిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద క్యూలైన్లలో ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి ఆలయానికి యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల నుంచి, జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ఇక్కడ వేపచెట్టు, పుట్ట రూపంలో ఉన్న అమ్మవారికి పసుపు, కుంకుమ చీరలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేశారు. జాతర సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. సీఐ షేక్‌గపూర్, ఎస్‌ఐలు పాపినాయుడు, రామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఎటువంటి అవంతరాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

మురుగు కాలువలో పైపులైన్

- తాగునీటికి తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికారులు



బురదనీరు వస్తున్న కుళాయిలు

రాంబిల్లి : ప్రభుత్వం సదుద్దేశ్యంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా లక్షలాది రూపాయలు వెచ్చించి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తుంది. అయితే పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ల తీరు, అధికారుల పర్యవేక్షణ లోపం తమకు శాపంగా మారిందని సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో దిమిలిలో గ్రామంలో తాగునీటి ఇబ్బందులతో రెండు నెలలుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. జల్‌జీవన్‌మిషన్ పథకంలో పైపులైన్లు వేయడానికి ఈ గ్రామంలో రోడ్లు రెండు వైపులా తవ్వేసి అరకొర పనులతో వదిలేశారు. పలు వీధుల్లో మురుగునీరు తాగునీరు కుళాయి పైపులైనులో కలిసిపోతుంది. దీంతో కుళాయిల ద్వారా మురుగు నీరు వస్తుంది. దీంతో అంటురోగాలు ప్రబలే అవకాశాలున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మరో పక్క వాల్వులు ఏర్పాటు చేయక పోవడంతో పలు కుళాయిల ద్వారా నీరు రాకుండా పోయింది. పైపులైను చివర పాయింట్లలో డమ్మీలు ఏర్పాటు చేయలేదు. దీంతో తాగునీరు వృథాగా పోతుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.



మురుగుకాలువలో కుళాయి పైపు

అక్కా చెల్లెమ్మలకు జగనన్న ఓ వరం

కోటవురట్ల: సీఎం జగనన్న అక్కా చెల్లెమ్మలకు దేవుడిచ్చిన ఓ గొప్ప వరమని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ అన్నారు. కె.వెంకటాపురంలో డ్వాక్రా సంఘ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ ఆసరా నిధుల జమపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగేళ్లలో డ్వాక్రా రుణమాఫీ పూర్తి చేశారన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో 79 లక్షల మహిళలకు లబ్ధి చేకూరిందన్నారు. ఐదేళ్లలో నవరత్నాలను పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, రానున్న కాలంలో మరింత అద్భుతమైన అభివృద్ధిని అందిస్తారని అన్నారు.

ఎస్‌ఈబీ సీఐగా ధర్మారావు

పాయకరావుపేట : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐగా ఎస్.ధర్మారావు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ఇంతవరకు పని చేసిన సీఐ పి.టి.వి.కుమార్ కొన్ని నెలల క్రితం శిక్షణ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి, ప్రస్తుతం నెల్లిమర్లకు బదిలీ అయినట్లు తెలిపారు. అదే విధంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఈబీ ఎస్‌ఐ రమేష్ కూడా బదిలీ అయ్యారు. త్వరలో ఎస్‌ఈబీ ఎస్‌ఐగా మరొకరు బాధ్యతలు స్వీకరించనున్నారు.

450 మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పాయకరావుపేట : పీఎల్ పురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యలు వున్న వారికి పరీక్షలు చేసి, మందులు అందించారు. గుండె జబ్బులకు సంబంధించిన వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు అందించారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు పర్యవేక్షణలో వైద్యులు ఎ.జయలక్ష్మి, డాక్టర్ వి.ఎస్.సౌందర్య, డాక్టర్ కె.రవికిరణ్, డాక్టర్ రఘురామ్‌లు రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేంపాడులో 500 మందికి వైద్య పరీక్షలు

నక్కపల్లి: వేంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం జరిగింది. వేంపాడు, కొత్తూరు గ్రామాలకు చెందిన సుమారు 500 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 15 మందిని నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫార్సు చేశారు. గొడిచర్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. శిబిరాన్ని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌లు మణిరాజు, పాపారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ నూకరత్నం సందర్శించారు.

నాగవరంలో ఘనంగా శోభాయాత్ర

మునగపాక : పాతనాగవరంలో శోభాయాత్ర సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆయోధ్యలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ఠలో భాగంగా నాగవరంలోని రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కాషాయం జెండాలతో ఊరేగింపు జరిపారు. అనంతరం రాత్రికి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరిపారు. కాటకోట నరసింగరావు, గనిశెట్టి దేవీశ్వరరావు, గనిశెట్టి వెంకటరావు, అప్పికొండ సంతోష్, పాలిపిని మహేష్, రాయి అప్పారావు, అప్పికొండ శర్వాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల హర్షం

రాంబిల్లి: ప్రభుత్వం తమ డిమాండ్లుపై సానుకూలత వ్యక్తం చేయడంపై మంగళవారం రాంబిల్లిలో అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. 11 డిమాండ్లలో 10 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని అంగన్‌వాడీ వర్కర్లు సంతోషం వ్యక్తం చేసారు. తామంతా విధుల్లోకి చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకుడు జి.దేముడునాయుడు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పాములవాకంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీటీసీ వెంకటలక్ష్మి

కోటవురట్ల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. పాములవాకలో వైఎస్సార్ ఆసరా నిధులు జమ కావడంతో డ్వాక్రా సంఘ సభ్యులు కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి గ్రామంలో ర్యాలీ చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి కూడా మహిళల ఆర్థికాభివృద్ధికి ఇంతలా కృషి చేసిన దాఖలా లేదన్నారు. ఇంటిని చక్కదిద్దే మహిళలు ఆర్థికంగా ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం జగన్ వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యవతి, వెలుగు సిబ్బంది, వలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్య భరోసా



నాగవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి అప్పారావు



నాగవరంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాసరి అప్పారావు అన్నారు. మండలంలోని నాగవరం సచివాలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శిబిరంలో 140 రకాల మందులు అందుబాటులో ఉంచారన్నారు. వైద్యాధికారి విమలగిరితో పాటు పలువురు వైద్యులు సేవలందించారు. కార్యక్రమంలో మల్లవరం సర్పంచ్ ఇందల హేమలత నాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్య సేవలు



పురుషోత్తపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్ సంచులను ప్రదర్శిస్తున్న వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో అప్పలనాయుడు

యలమంచిలి : ప్రజల వద్దకే వైద్య సేవలందించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని వైస్ ఎంపీపీ రాజాన శేషు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పురుషోత్తపురం గ్రామంలో జరిగిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు వైద్య శిబిరంలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గత తెలుగుదేశం హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వసతులు, మందులు, వైద్య సిబ్బంది లేక సకాలంలో వైద్య సేవలు అందేవి కావని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్, అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎల్లవేళలా వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పురుషోత్తపురంతో పాటు సమీప గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి తరలివచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీడీవో అప్పలనాయుడు, సర్పంచ్ సునీత, ఏవో దేవీ ప్రసాద్ పర్యవేక్షించారు. యలమంచిలి సీహెచ్‌సీ, రేగుపాలెం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు



రాట్నాలపాలెంలో కంటి పరీక్ష చేస్తున్న వైద్యురాలు

పేదలకు కార్పొరేట్ వైద్యం

కోటవురట్ల: పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని సర్పంచ్ బొడ్డపాటి అనిల్‌కుమార్ అన్నారు. రాట్నాలపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గతంలో వైద్య సేవలు పొందాలంటే ఓ యుద్ధంలా ఉండేదన్నారు. పల్లె నుంచి పట్టణాలకు చికిత్స కోసం వెళ్లాల్సివచ్చేదన్నారు. ఇపుడు పల్లెలోనే సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటికే వైద్య సేవలు అందుతుండగా మరింత విస్తృత పరుస్తూ ప్రత్యేక వైద్య నిపుణల ద్వారా వైద్య సేవలు అందించడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఎంపీటీసీ వి.రాంబాబు, ఎంపీహెచ్‌ఈవో గోవిందరావు, వైద్యులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు, నాయకులు

నక్కపల్లి : ఉద్దండపురంలో ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం నుంచి స్వామివారికి ఆంజనేయ హోమాలు తమలపాకు పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామంలో కోలాటాలు, భజనల, తప్పెటగుళ్ల, కాంతారా డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో పెద్ద తిరునాళ్ల జరిగింది. ఆలయంలో ఏకాహం ఏర్పాటు చేశారు. స్వామివారిని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నియోజకవర్గ సమన్వయకర్త రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ కాసులమ్మ, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్‌లు పాపారావు, మణిరాజు, సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీలు బచ్చలరాజు, లొడగల చంద్రరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి తదితరులు దర్శించుకున్నారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఊపందుకున్న రబీ వరిసాగు



వాడ్రాపల్లిలో రబీ వరి సాగు

మునగపాక: మండలంలోని పలు ప్రాంతాల్లో రబీ వరి సాగు ఊపందుకుంది. మండల వ్యాప్తంగా వరి సాధారణ విస్తీర్ణం 97 హెక్టార్లు కాగా ఇంతవరకు 15 ఎకరాలకు పైగా వరి సాగు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఒకవైపు అందుబాటులో ఎరువులు,విత్తనాలు మరో వైపు వాతావరణం అనుకూలించడంతో రైతులు రబీలో వరిసాగుకు సమాయత్తమవుతున్నారు. వాడ్రాపల్లి ఆవ ప్రాంతంలో కొన్ని చోట్ల వరి ఉడుపులు ప్రారంభం కాగా మరికొన్ని ప్రాంతాల్లో ఉడుపులకు సంబంధించిన పనులు ముమ్మరం అవుతున్నాయి. సీజన్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్: 9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com